క్లుప్తంగా

నేడు 'భూ భారతి'పై అవగాహన సదస్సు

కాళేశ్వరం: మహదేవపూర్ మండల కేంద్రం లోని రైతువేదికలో నేడు(సోమవారం) భూ భారతి చట్టాంపై అవగాహన సదస్సును నిర్వ హిస్తున్నట్లు తహసీల్దార్ ప్రహ్లాద్‌రాథోడ్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయం 10 గంటలకు నిర్వహించే ఈ కార్య క్రమానికి కలెక్టర్ రాహుల్‌శర్మ, సబ్‌కలెక్టర్ మయాంక్‌సింగ్ హాజరవుతున్నారని తెలిపారు. రైతులు, ప్రజలు హాజరుకావాలని కోరారు.

నియామకం



భూపాలపల్లి అర్బన్: తెలంగాణ మీ సేవా ఆప రేటర్ల అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యద ర్శిగా జిల్లా కేంద్రానికి చెందిన కొత్త కిరణ్‌కు మార్‌ను నియమించారు. ఈ మేరకు ఆదివారం జిల్లా కేంద్రంలో జిల్లాలోని మీ సేవా ఆపరేటర్లు కిరణ్‌కుమార్‌ను ఘనంగా సన్మానించారు.

పోగొట్టుకున్న ఫోన్ అందజేత



గోవిందరావుపేట: వరంగల్‌కు చెందిన సునీల్ ఆరు నెలల క్రితం మేడారానికి వెళ్తుండగా పస్రా సమీపంలో ఫోన్ పోయింది. ఈ మేరకు బాధితుడు పస్రా పోలీస్ స్టేషన్‌లో దరఖాస్తు చేయగా సీఈఐఆర్ పోర్టల్ ఆపరేటర్ కానిస్టేబు ఎల్ రతన్ సింగ్ సహాయంతో ఫోన్‌ను రికవరీ చేశారు. కాగా, ఆదివారం బాధితుడికి ఎస్సై కమలాకర్ అందజేశారు.

చికిత్స పొందుతున్న వృద్ధుడి మృతి

రేగొండ: మతిస్థిమితం కోల్పోయి వృద్ధుడు పురుగుల మందు తాగి చికిత్స పొందుతూ మృతి చెందిన ఘటన మండలంలోని జూబ్లీన గర్ గ్రామంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని జూబ్లీనగర్ గ్రామానికి చెందిన కేతిరెడ్డి వెంకట్ రెడ్డి (83) మతిస్థిమితం కోల్పోయి గురు వారం పురుగుల మందు తాగాడు. గమనిం చిన కుటుంబ సభ్యులు ఎంజీఎం ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ శనివారం రాత్రి మృతి చెందాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సందీప్ కుమార్ తెలిపారు.

గుండెపోటుతో యువకుడి..

ఏటూరునాగారం: గుండెపోటుతో యువకుడు మృతి చెందిన సంఘటన మండల కేంద్రంలో ఓడవాడలో చోటు చేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి.. మండల కేంద్రంలో ఓడవాడలో నివాసం ఉంటున్న చాంద్‌పాషా(30) చికెన్ షాపు నడుపుకుంటూ కుటుంబాన్ని పోషించే వాడు. కాగా ఇటీవల కోళ్ల రోగాల బారిన పడుతున్నాయని ప్రచారం జరగడంతో చికెన్ షాపు నడవలేదు. దీంతో కుటుంబం సాగడా నికి భార్య, పిల్లలతో కలిసి హైదరాబాద్‌లో ఓ ప్రైవేట్ జాబ్‌లో పనిచేస్తూ జీవనం సాగించేవా డు. ఈ క్రమంలోనే ఆదివారం ఉదయం హైద రాబాద్‌లో గుండెనొప్పిగా ఉందని ఇంటి వద్ద కుప్పలికూలి పోయి మృతి చెందాడు. చిన్నత నంలోనే భర్తను పొగొట్టుకున్న భార్య, ఇద్దరు పిల్లలు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు

వేసవి దుక్కులతో మేలు

- సారవంతంగా మారనున్న భూమి
- పెరగనున్న పంట దిగుబడి



ట్రాక్టర్‌తో దుక్కి దున్నుతున్న రైతు

మొగుళ్లపల్లి: యాసంగి పంటకోత అనంతరం భూమిని కలియ దున్నటం వల్ల రైతులకు ఎంతో ప్రయోజనం కలుగుతుంది. వేసవి దుక్కులు లోతు గా వాలుకు అడ్డంగా దున్నుకోవడంతో తొలకరి వర్షాలు పడగానే నీరు భూమిలోకి ఇంకి భూమి కోతకు గురికాకుండా ఉంటుంది. లోతు దుక్కుల వల్ల భూమి పైపొరలు కిందికి, కింది పొరలు పైకి తిరగబడి నేల సారవంతంగా మారుతుంది. ఇలా చేయడం వల్ల భూమిలో తేమశాతం పెరిగి భూసారం అభివృద్ధి చెందుతుంది.

పంటకు లభించనున్న పోషక పదార్థాలు

వేసవి దుక్కులు దున్నేముందు పొలంలో గొర్రెల, పశువుల మందలను తోలడం వలన అవి విసర్జించే వ్యర్థాలు భూమిలోకి చేరి సేంద్రీయ ఎరువుగా తయారై భూసారం అభివృద్ధికి ఎంతగానో ఉపయో గపడతాయి. అలాగే పశువుల పెంట, కంపోస్టు ఎరువు, చెరువు మట్టిని వెదజల్లడం వల్ల నేల సార వంతమై పంట దిగుబడి పెరగడంతో పాటు తేమ శాతం పెరుగుతోంది. సాధారణంగా రైతులు పంట చేతికందగానే పంటల నుంచి వచ్చే ఎండు ఆకులు, చెత్తాచెదారం కాల్చివేయకుండా లోతు దుక్కులు చేయటం వల్ల చెత్తాచెదారం, ఎండు ఆకులు నేల పొరల్లో కలిసిపోతాయి. అవి కుళ్లిపోయి ఎరువుగా మారి పంటకు కావల్సిన పో షక పదార్థాలు పుష్క లంగా లభిస్తాయి. దీంతో పంట దిగుబడి పెరిగి రైతులకు మేలు చేకురుతుంది.

తెగుళ్ల నివారణకు దోహదం

వేసవి కాలంలో చాలా వరకు భూమి ఖాళీగా ఉం టుంది. అలాంటి సమయంలో పంటలను ఆశించే అనేక రకాల పురుగులు నిద్రావస్థ దశలో చెత్తాచె దారంలో, కొయ్యల కాడల్లో గడుపుతాయి. తెగు ళ్లను కలుగజేసే శిలీంధ్రాల వంటివి భూమి లోపల ఆశ్రయం పొందుతాయి. వీటి శిలీంధ్ర బీజాలు భూ మిలో నిల్వ ఉంటాయి. వేసవి దుక్కుల వల్ల భూమి లోపల పొరల్లో ఉన్న శిలీంధ్ర బీజాలు మట్టితో పాటు పైకి వస్తాయి. అవి అధిక ఉష్ణోగ్రతకు గురై వ్యాధి కలుగజేసే శక్తిని కోల్పోతాయి. అలాగే పైకి వచ్చిన చీడ పురుగుల గుడ్లు, లార్వాలు, ప్యూపా లను పక్షులు, కొంగలు తిని నాశనం చేస్తాయి. అలాగే సాధారణంగా పంటలేని సమయంలో భూమిలో కలుపు మొక్కలు పెరుగుతాయి. వేస విలో లోతు దుక్కుల వల్ల లోతుకు పాతుకుపోయిన కలుపు మొక్కలు నేల పైపొరల్లోకి చేరటం వల్ల అధిక ఉష్ణోగ్రతకు అవి నశిస్తాయి. దీంతో తదుపరి పంటలో కలుపు తాకిడి తక్కువగా ఉంటుంది.

పంటలకు ఎంతో మేలు



వానాకాలం పంటలు సాగుచేసుకునే ముందుగానే వేసవి దుక్కులు దున్నడం ద్వారా సాగు భూములు సారవంతమవడమే కాకుండా చీడపీడలు నశిస్తాయి. దీంతో పురుగు మందుల అవసరం కూడా ఎక్కువగా ఉండదు. పంట దిగుబడులు పెరుగుతాయి.

- నర్సింగరావు, రైతు మొగుళ్లపల్లి

సేంద్రియ ఎరువులపై దృష్టి..



రైతులు వీలైనంతగా సేంద్రియ ఎరువులపై దృష్టి సారిస్తే మంచి దిగుబడులు వస్తాయి. వానాకాలం ఆరంభానికి ముందు వేసవిలో దుక్కులు దున్నితే రైతుకు ఎంతో మేలు చేకురుతుంది. భూమిలో తేమ శాతం నిలకడగా ఉండి విత్త నాలు మొలకెత్తిన సమయంలో మొక్కకు ఎంతో మేలు చేకురుతుంది.

- సురేందర్‌రెడ్డి, మండల వ్యవసాయాధికారి

ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలి



కాటారం: నివాళులర్పిస్తున్న ఉద్యోగులు, సిబ్బంది



ఏటూరునాగారం: చర్చిలో..

కాటారం: కశ్మీర్‌లోని పహల్గాంలో తీవ్రవాదుల కాల్పుల్లో మృతి చెందిన పర్యాటకుల మృతికి సం తాపంగా మండల కేంద్రంలో ఆదివారం గ్రామపం చాయితీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అడ్వైజర్ దోమల శ్రీనివాస్ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహిం చారు. మృతులకు నివాళులర్పించి వారి కుటుం బాలకు సంతాపం ప్రకటించారు. ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్ర మంలో గ్రామపంచాయితీ ఉద్యోగుల సంఘం మం డల అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, ప్రధాన కార్యదర్శి బోడ రాజయ్య, శశికుమార్, కొండయ్య, దుర్గం రాజేశ్వరీ, మండలంలోని కారోబర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

ఏటూరునాగారం: కశ్మీర్‌లో పహల్గాం దాడిలో మృ తి చెందిన పర్యాటకుల ఆత్మ శాంతించాలని ఆదివారం మండలకేంద్రంలోని చర్చిలో నివాళుల ర్పించి మౌనం పాటించారు. పాస్టర్ బిజ్జు, సభ్యులు ముత్తయ్య, అశోక్, జ్యోతి పాల్గొన్నారు.

ఆదివాసీలపై దాడులు నిలిపివేయాలి



నినాదాలు చేస్తున్న నాయకులు

ములుగు రూరల్: ఆదివాసీలపై కేంద్ర ప్రభుత్వం దాడులను నిలిపివేయాలని సీపీఐఎంఎల్ కేంద్ర కమిటీ నాయకుడు గుర్రం విజయ్‌కుమార్ డిమాం డ్ చేశారు. జిల్లా కేంద్రంలోని డీఎల్ఆర్ ఫంక్షన్ హాల్‌లో ఆదివారం నిర్వహించిన విలేకర్ల సమా వేశం నిర్వహించారు. ముందుగా డీఎల్ఆర్ ఫంక్షన్ హాల్ నుంచి జాతీయ రహదారిపై ర్యాలీ నిర్వహిం చారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అటవీ ఖనిజ సంపదను బడా కార్పొరేట్ కంపెనీలకు కట్టబెట్టడాన్ని ప్రభు త్వం ఉపసంహరించుకోవాలన్నారు. ఆదివాసీలపై జరుగుతున్న దాడులపై సుప్రీంకోర్టు జడ్జితో విచార ణ జరిపించి దోషులను కఠినంగా శిక్షించాలన్నారు. 1/70 యాక్ట్, అటవీ హక్కులు చట్టం 2006ను అమలు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అధికారాన్ని అడ్డుపెట్టుకుని స్వదేశీ కం పెనీల పేరుతో విదేశీ కంపెనీలతో చేతులు కలిపి దేశ సంపదను లూటి చేస్తున్నాయని దుయ్య బట్టారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతుకూలీ సంఘం రాష్ట్ర నాయకులు బొర్ర ఆనంద్, అఖిల భారత రైతుకూలీ సంఘం అధ్యక్షుడు పల్లెబోయిన స్వామి, ఏఐకేఎంఎస్ రాష్ట్ర నాయకులు భాస్కర్, ప్రసాద్, ఉప్పలయ్య, ప్రతాప్‌రెడ్డి, ఈర్ల పైడి, న్యూడెమోక్రసీ నాయకులు అప్పారావు, సమ్మయ్య, దేవేందర్, నెమలి, నర్సయ్యతో పాటు తదితరులు పాల్గొన్నారు.

రజతోత్సవ సభకు తరలిన నాయకులు



మల్హర్: సభకు వెళ్తున్న నాయకులు



కాటారంలో..

హనుమకొండ జిల్లా ఎల్కతుర్తిలో ఆదివారం నిర్వహించిన బీఆర్ఎస్ రజతోత్సవ సభకు ఆదివారం జిల్లా వ్యాప్తంగా పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో తరలివెళ్లారు. పలు వాహనాల్లో పెద్ద ఎత్తులో నాయకులు, కార్యకర్తలు బయల్దేరి వెళ్లారు. అంతకుముందు గ్రామాల్లో ర్యాలీలు నిర్వహించి నినాదాలు చేశారు. కేసీఆర్‌తోనే తెలం గాణ అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు.

- సాక్షి నెట్‌వర్క్



టేకుమట్లలో..

ఉద్యమకారుల హామీలను నెరవేర్చాలి



నినాదాలు చేస్తున్న ఉద్యమకారులు

మల్హర్: తెలంగాణ ఉద్యమకారులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని తెలం గాణ ఉద్యమ కారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోలోజు సత్యనారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి ముడితనపెల్లి ప్రభాకర్ డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రం తాడిచర్లలో టీయూ ఎఫ్ ఫోరం మండల అధ్యక్షుడు బూడిద సతీశ్ అధ్య క్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లా డారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతీ ఉద్యమకారుడికి 250 గజాల ఇంటి స్థలంతో పాటు ఇల్లు లేని వారికి ఇల్లు, పెన్షన్ సౌకర్యం కల్పిస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్నట్లు తెలిపారు. అలాగే ఉద్య మకారుల మీద నమోదైన కేసుల విషయమై ప్రత్యేక కోర్టును ఏర్పాటు చేస్తామని ప్రకటించింద న్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన మాటను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాజయ్య యాదవ్, ఐతు బాపు, బడితెల వెంకటస్వామి, బండారి శంక రయ్య, కోట చంద్రమౌళిగౌడ్, అవిర్నేని పురుషోత్తం రావు, షేక్ చాంద్ పాషా, ముద్రవేణి కిష్టయ్య, ఆకుల సదానందం, గట్టయ్య, మహిళా అధ్యక్షు రాలు బండారి యశోద, గుంటుకు వసంతతో పాటు పాల్గొన్నారు.

జాబ్‌మేళాకు తరలిన నిరుద్యోగులు



చిట్యాల: నిరుద్యోగులను తరలిస్తున్న అధికారులు



టేకుమట్ల: జాబ్‌మేళాకు తరలుతున్న యువకులు

చిట్యాల/టేకుమట్ల: జిల్లా కేంద్రంలో నిర్వహించిన జాబ్ మేళాకు చిట్యాల, టేకుమట్ల మండలాల నుం చి నిరుద్యోగులు ఆదివారం తరలివెళ్లారు. ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు ఆధ్వర్యంలో నిర్వహిం చే మెగా జాబ్‌మేళాకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో జాబ్‌మేళాకు తరలించారు.

బీఆర్ఎస్ ఆవిర్భావ వేడుకలు



చిట్యాల: ఆవిర్భావ వేడుకల్లో నాయకులు



మొగుళ్లపల్లిలో..



రేగొండలో..

రేగొండ: బీఆర్ఎస్ 25వ ఆవిర్భావ వేడుకలను రేగొండ, కొత్తపల్లిగోరి మండల కేంద్రాలతో పాటు పలు గ్రామాలలో ఆదివారం ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా రేగొండలో మండల పార్టీ అధ్యక్షుడు అంకం రాజేందర్, కొత్తపల్లిగోరిలో పార్టీ టౌన్ అధ్యక్షుడు రఘుసాల తిరుపతి జెండా ఆవిష్కరణ చేశారు.

చిట్యాల: మండల కేంద్రంతో పాటు మండలంలోని జూకల్, చల్లగరిగ, నైన్‌పాక, అందుకుతండా తదితర గ్రామాలలో బీఆర్ఎస్ జెండాలను ఎగరవే శారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు అల్లం రవీందర్ మాట్లాడుతూ రాబోయే రోజుల్లో బీఆర్ ఎస్ అధికారంలోకి రావడం ఖాయం అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ గొర్రె సాగర్, మం డల యూత్ అధ్యక్షుడు తొటం నవీన్, నాయకులు బైరం భద్రయ్య, పెరుమాండ్ల రవీందర్, రమ ణాచారి, సరోజన, శ్రీదేవి, కర్ణ, స్వామి, సమ్మయ్య, రాజేందర్, సారయ్య, రాకేశ్, తిరుపతి, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మొగుళ్లపల్లి: మండల కేంద్రంతో పాటు మండలం లోని అన్ని గ్రామాల్లో బీఆర్ఎస్ ఆవిర్భావ వేడుక లను నాయకులు ఘనంగా నిర్వహించారు. పార్టీ జెండాలను ఆవిష్కరించి, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

మేడే వేడుకలు ఘనంగా నిర్వహించాలి

- ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి జంపాల రవీందర్



మాట్లాడుతున్న రవీందర్

ములుగు రూరల్: మేడే వేడుకలను గ్రామాల్లో ఘనంగా నిర్వహించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి జంపాల రవీందర్ అన్నారు. ఈ మేరకు సంఘం కార్యాలయంలో బండి నర్సయ్య ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఎనిమిది గంటల పని దినాల కోసం చేసిన పోరాటంలో వేలాది మంది కార్మికులు ప్రాణాలు కోల్పోయారన్నారు. అలాంటి పనిగంటలను కేంద్ర ప్రభుత్వం 14 గంటలకు పెంచే పనిలో ఉందని దుయ్యబట్టారు. 44 కార్మిక చట్టాలను 4లేబర్ కోడ్ లుగా మార్చి కార్మికుల హక్కులను కాలరాస్తున్నార న్నారు. సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును అమలు చేయడంలో పాలకులు విఫలమయ్యారని తెలిపారు. కార్మికులు మేడే కార్యక్రమాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఎండి. అమ్జద్‌పాషా, ముత్యాల రాజు, ఇంజం కొమురయ్య, శ్రీనివాస్, సదయ్య, లక్ష్మీ, పెద్ద రాజన్న, అయిలయ్యతో పాటు తదితరు లు పాల్గొన్నారు.

అన్నదాతల అరిగోస

- కొనుగోలు కేంద్రాల్లో తడుస్తున్న ధాన్యం
- అకాల వర్షాలతో తీవ్ర నష్టం



కొనుగోలు కేంద్రంలో ఆరబోసిన ధాన్యపు రాశులు

గోవిందరావుపేట: మండలంలోని పలు గ్రామాల్లో పది రోజుల కిందట కురిసిన వర్షాల నుంచి రైతులు తేరుకోకముందే మళ్లీ కురుస్తున్న వర్షానికి అన్న దాతలు అరిగోస పడుతున్నారు. శనివారం రాత్రి నుంచి ఆదివారం ఉదయం వరకు మండలంలోని చల్వాయి, గోవిందరావుపేట, పస్రా, బుస్సాపూర్, దుంపెల్లిగూడెం, మొద్దులగూడెం గ్రామాల్లో కురిసిన వర్షానికి రైతులు ఆగమాగం అయ్యారు. మొన్నటి దాకా సాగునీరు అందక కష్టపడి పండించి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తీసుకోస్తే సకాలం లో కొనుగోలు చేయడం లేదని రైతులు వాపోతు న్నారు. మ్యాచర్ రాలేదని, తాలు ఉందని పలు రకాల కారణాలతో తిప్పలు పెడుతున్నారని ఆవే దన వ్యక్తం చేస్తున్నారు. ఆటు ధాన్యాన్ని, ఇటు బస్తాలకు కాపాల కాయలేక అకాల వర్షానికి కాపాడుకోలేక రైతులు ఆందోళన చెందుతున్నారు. అకా ల వర్షానికి కొనుగోలు కేంద్రంలోని ధాన్యం తడిసిపోతుండడంతో కన్నీటి పర్యంతమవుతు న్నారు. వాతావరణంలో మార్పులతో ఎండబోసిన ధాన్యాన్ని రాశులుగా చేయడం, మళ్లీ ఎండ రాగానే అరబెట్టడం, సమయానికి కూలీ వాళ్లు దొరకక నర కయాతన అనుభవిస్తున్నామని రైతులు వాపోతు న్నారు. మండలంలో పండించిన ధాన్యాన్ని కొనడా నికి కొన్ని మిల్లర్లకి కేటాయిస్తే వారు పలు రకాల షరతులు పెడుతున్నారని ఆరోపిస్తున్నారు. ఎలాం టి కోతలు విధించకుండా సకాలంలో తెచ్చిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని, మిల్లర్ల ఆగడాలను ప్రభుత్వం అరికట్టాలని రైతులు కోరు తున్నారు.



మబ్బులు పట్టడంతో ధాన్యాన్ని కుప్పలుగా చేస్తున్న రైతులు

సన్న ధాన్యం వద్దంటున్నారు



నేను 10 ఎకరాలు వరి పంట పండించా. ధాన్యా న్ని కొనుగోలు కేంద్రానికి తేస్తే కొనేటోళ్లు లేరు. ఎం డబోసిన తర్వాత తూర్పాల పట్టి, మ్యాచర్ వచ్చిన కూడా మిల్లర్లు క్వింటాకు 16 కిలోలు తరుగు తీస్తాం అంటున్నారు. అసలు సన్న ధాన్యం వద్దు అంటూ మిల్లర్లు చెప్పుతు న్నారు. ఓ వైపు అకాల వర్షాలు పడుతు న్నాయి. ఎట్లా కాపాడుకోవాలో అర్థం కావడం లేదు. మిల్లర్లతో సంబంధిత అధికారులు మాట్లాడి రైతులకు న్యాయం చేయాలి.

- చాపల కిషన్ రెడ్డి, రైతు, చల్వాయి

ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం



టేకుమట్ల: ఉపాధ్యాయులతో పూర్వ విద్యార్థులు



మొగుళ్లపల్లిలో..

టేకుమట్ల: మండలంలోని వెలిశాల ఉన్నత పాఠశా లకు చెందిన 2009–10 పదో తరగతికి చెందిన పూర్వ విద్యార్థులు ఆదివారం పాఠశాల ఆవరణలో ఘనంగా సమ్మేళనాన్ని నిర్వహించేకున్నారు. అప్పటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. చదువు నేర్పిన గురువులను సన్మానించారు. ఈ కార్యక్ర మంలో ప్రధానోపాధ్యాయుడు ప్రసాద్, ఉపాధ్యా యులు అశోక్‌కుమార్, రేణుక, సాంభలింగాచారీ, కుమార్, సంపత్‌రావు, సుమలత, విద్యార్థులు సుమన్, నభీ, అనిల్, నరేష్, కుమార్, రమేశ్,, స్రవంతి, అరుణ, శ్రావణి, సుప్రజ, తిరుమల, రుక్సాన, మనికతో పాటు తదితరులు పాల్గొన్నారు.

మొగుళ్లపల్లి: మండలంలోని పిడిసిల్ల జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో 2005–06 బ్యాచ్ పదో తరగతి విద్యా ర్థులు ఆదివారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మే ళనం నిర్వహించారు. వివిధ రంగాల్లో స్థిరపడిన పూర్వ విద్యార్థులందరు ఒకచోట కలుసుకొని ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. అనంత రం నాటి గురువులను ఘనంగా సన్మానించారు. ఉ పాధ్యాయులు సోమయ్య, సత్తయ్య, డివిఎస్‌చారీ, శ్రీరాంరెడ్డి, మహేందర్‌రెడ్డి, రాజమణి, కవిత, సో మయ్య, ప్రసాద్, నటరాజ్, వెంకటేశ్వర్లు, నర్స య్య, పూర్వ విద్యార్థులు అజయ్, శ్రీనివాస్, రషీద్, రమేశ్, శ్రీనివాస్, కిరణ్, రాకేశ్ పాల్గొన్నారు.

దేశ రక్షణకు పాటుపడాలి

- బీజేపీ జిల్లా అధ్యక్షుడు బలరాం

ములుగు రూరల్: పార్టీలకు అతీతంగా భారతీయులు ఏకమై దేశ రక్షణకు పాటుపడాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు సిరికొండ బలరాం అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశం లో సరికొండ బలరాం మాట్లాడారు. కాశ్మీర్‌లోని పహల్గాంలో హిందువులపై ఉగ్రవాదులు దాడి చేసి 26 మందిని పొట్టన పెట్టుకోవడం అమానుషమని అన్నారు. కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్‌షా ఇచ్చిన ఆదేశాల మేరకు జిల్లా లో పాకిస్తాన్‌కు చెందిన వారు భారతదేశం వదిలి వెళ్లి పోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొత్త సురేందర్, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ భూక్య జవహర్‌లాల్, నాయకులు రవింద్రాచారి, కృష్ణాకర్, రాజ్‌కుమార్, విశ్వనాథ్, నాగరాజుతో పాటు తదితరులు పాల్గొన్నారు.